

3 లో..

స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 13 ఏప్రిల్ 2026 పేజీలు : 14

## హుజూర్‌నగర్, కోదాడ ఎత్తిపోతల

# పథకాలను ఖరీఫ్-2026 నాటికి పూర్తి చేయాలి

నీటిపారుదల శాఖ అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ఆదేశాలు

సచివాలయంలో సూర్యాపేట జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి విస్తృత స్థాయి సమీక్ష

ముక్త్యాల, జనపహాడ్ బ్రాంచ్ కాలువలతో పాటు పెండింగ్ లిఫ్టులపై ప్రత్యేక నజర్

హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి

రూ. 1,642 కోట్లతో ముక్త్యాల బ్రాంచ్ కాలువ



2 లో..



2 లో..

## సాగర్ డ్యామ్‌ను సందర్శించిన కేంద్ర డ్యామ్ సేఫ్టీ భద్రతా బృందం

డ్యామ్ పటిష్టతపై అధికారులతో చైర్మన్ సమీక్ష

రెండు రోజుల పాటు కొనసాగనున్న డ్యామ్ సేఫ్టీ బృందం పర్యటన

రెండవ రోజు ప్రధాన డ్యామ్ గ్యాలరీలను పరిశీలించనున్న నిపుణులు

## కెమిస్ట్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో

# భారీ ర్యాలీ

10





## అసమానతలను తొలగించడమే కమ్యూనిస్టు లక్ష్యం.

10

సమాజంలో ఉన్న అసమానతులను తొలగించడమే కమ్యూనిస్టు లక్షమని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

నిడమనూరు, ఏప్రిల్,12(ప్రజాజ్యోతి)ః ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని కుంటిగొర్ల గూడెం శివారులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర ప్రదేశ్ లోని బడాయు జిల్లా అడుపురా గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ సురేష్ (35) వరి కోత మిషన్ ను తరలించే ట్రాక్టర్లను అతివేగంగా నిర్లక్ష్యంగా నడపడంతో అదుపుతప్పి తిరగబడింది. ఈ ఘటనలో సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి నిడమానూరు ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.మృతుడికి భార్య, ముగ్గురు సంతానం ఉన్నట్లు సమాచారం.



# సాగర్ డ్యామ్‌ను సందర్శించిన కేంద్ర డ్యామ్ సేఫ్టీ భద్రతా బృందం

**డ్యామ్ పటిష్టతపై అధికారులతో చైర్మన్ సమీక్ష**

**రెండు రోజుల పాటు**

**కొనసాగనున్న డ్యామ్ సేఫ్టీ బృందం పర్యటన**

**రెండవ రోజు ప్రధాన డ్యామ్ గ్యాలరీలను**

**పరిశీలించనున్న నిపుణులు**

**నాగార్జున సాగర్,ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి**

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నాగార్జున సాగర్ డ్యామ్ భద్రతను పర్యవేక్షించేందుకు కేంద్ర డ్యామ్ సేఫ్టీ ఎక్స్‌పర్ట్ కమిటీ చైర్మన్ దేవేంద్ర కుమార్ శర్మ నేతృత్వంలోని ఉన్నత స్థాయి బృందం ఆదివారం ప్రాజెక్టును సందర్శిం చారు, ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు సూపర్డెంట్ ఇంజనీర్ మల్లికార్జునరావు పూల బొకే అందించి ఘన స్వాగతం పలికారు,పర్యటనలో భాగంగా సాయంత్రం చేరుకున్న ఈ బృందం,డ్యామ్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు డ్యామ్ వద్ద సుమారు రెండున్నర గంటల పాటు గడిపిన ఈ నిపుణుల బృందం,ప్రాజెక్టు ప్రస్తుత స్థితిగతులు మరియు భద్రతా ప్రమాణాలపై నీటి పారుదల శాఖ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు డ్యామ్ పటిష్టతకు సంబంధించి పలు కీలక సూచనలు





చేశారు.రెండు రోజుల పాటు సాగే ఈ పర్యవేక్షణలో భాగంగామొదటి రోజు ప్రధానంగా డ్యామ్ స్పిల్ వే ప్రాంతాన్ని సందర్శించి సాంకేతిక అంశాలను పరిశీలించీ నట్లు అధికారులు తెలిపారు,రెండవ రోజు పర్యటనలో భాగంగా సోమవారం ఈ బృందం డ్యామ్‌లోని కీలక విభాగాలను తనిఖీ చేయనుంది.ప్రధాన డ్యామ్ గ్యాలరీ లోతైన అంతర్గత భాగాలను పరిశీలించి పటిష్టతను అంచనా వెయ్యనురు,ఈ పర్యటనలో ఎస్.పి.ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస రావు డ్యామ్ భద్రతా విభాగం సిబ్బంది మరియు నీటి పారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# హుజూర్‌నగర్, కోదాడ ఎత్తిపోతల పథకాలను ఖరీఫ్-2026 నాటికి పూర్తి చేయాలి

**నీటిపారుదల శాఖ అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ఆదేశాలు**

**సచివాలయంలో సూర్యాపేట జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి విస్తృత స్థాయి సమీక్ష**

**ముక్త్యాల, జనపహాడ్ బ్రాంచ్ కాలువలతో పాటు పెండింగ్ లిఫ్టులపై ప్రత్యేక నజర్**

**ట్రాన్స్‌కో అధికారులతో సమన్వయం చేసుకొని విద్యుత్ పనులను వేగవంతం**

**చేయాలని సూచ**

**హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి**

**రూ. 1,642 కోట్లతో ముక్త్యాల బ్రాంచ్ కాలువ**

కోదాడ రూరల్ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్ మరియు కోదాడ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కొనసాగుతున్న అన్ని ఎత్తిపోతల పథకాలను రాబోయే ఖరీఫ్-2026 సీజన్ నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో సూర్యాపేట జిల్లా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని, పెండింగ్ పనులను నియోజకవర్గాల వారీగా ఆయన నిశితంగా పరిశీలించారు.?ముఖ్యంగా హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల పరిధిలోని రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మరియు జవహర్ జనపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం వంటి ప్రధాన ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులపై మంత్రి ఆరా తీశారు. 53,000 ఎకరాల భారీ ఆయకట్టుకు సాగునీరు స్థిరీకరించాలనే లక్ష్యంతో రూ. 1,642 కోట్ల భారీ వ్యయంతో చేపట్టిన మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కాలువ ఎత్తిపోతల పథకం పనులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా రూ. 292 కోట్ల వ్యయంతో 10,000 ఎకరాలకు సాగునీరు అందించే జవహర్ జనపహాడ్ బ్రాంచ్ కాలువ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిని కూడా ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు.?మంత్రి తన స్వస్థలమైన హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రైతులకు సాగునీటి కష్టాలు తీర్చడమే లక్ష్యంగా 2,041 ఎకరాలకు నీరందించే బెట్టే తండా ఎత్తిపోతల పథకంతో పాటు, 3,200 ఎకరాలకు లబ్ధి చేకూర్చే నక్కగూడెం ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కోదాడ నియోజకవర్గ పరిధిలో 4,460 ఎకరాలు సేద్యంలోకి తీసుకురావడానికి ఉద్దేశించిన రెడ్లకుంట ఎత్తిపోతల పథకం, 5,000 ఎకరాలకు సాగునీరు అందించే రాజీవ్ శాంతినగర్ లోని రాజీవ్ ఎత్తిపోతల పథకం, మరియు నాగార్జునసాగర్ ఎడమ కాలువపై నడిగూడెంలో 3,500 ఎకరాల ఆయకట్టు కోసం చేపట్టిన ఆర్-9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులన్నీ వేగంగా కొనసాగేలా చూడాలన్నారు.?సాగునీటి పథకాలకు సివిల్ పనులతో పాటు విద్యుత్ సౌకర్యం అత్యంత కీలకమని గుర్తు చేస్తూ, ట్రాన్స్‌కో అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకొని అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ యార్డులు, విద్యుత్ సరఫరా సదుపాయాలను నిర్ణీత సమయంలోగా ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సాగునీటి ప్రాజెక్టులతో పాటు జిల్లాలో నీటిపారుదల శాఖ పరిపాలనను బలోపేతం చేసేందుకు హుజూర్‌నగర్‌లో రూ. 7.99 కోట్లతో, కోదాడలో రూ. 5.12 కోట్లతో నిర్మిస్తున్న కొత్త కార్యాలయ భవనాల నిర్మాణాన్ని కూడా వేగవంతం చేయాలని సూచించారు. ఈ భవనాల రూపకల్పన మరియు నిర్మాణంలో ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, ఆ బాధ్యతను చీఫ్ ఇంజనీర్ నాగభూషణ్ రావుకు అప్పగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సూర్యాపేట జిల్లా రైతులకు రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచే నిరంతర సాగునీరు అందేలా, అధికారులందరూ అంకితభావంతో పనిచేసి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ సమీక్షా సమావేశంలో ఈఎన్‌సీ జనరల్ రమేష్ బాబు, ఓఎస్డీ ఇరిగేషన్ భీమ్ ప్రసాద్ తో పాటు పలువురు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో రేస్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

### విద్యార్థుల విజయం గర్వకారణం

### రేస్ చైర్మన్ బాణాల వసంత రెడ్డి అభినందనలు



**కోదాడ టౌన్, ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి):**

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో కోదాడ రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన రెడ్డి శ్రీ తేజన్య ఎంపీసీ విభాగంలో 470కి 468 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి ర్యాంకు పొందగా, సిహెచ్ యామిని 467 మార్కులతో ద్వితీయ ర్యాంకు సాధించారు. అలాగే ఎన్. మౌనిక, జి. భవ్య శ్రీ, ఆర్. శ్రీనిజా రెడ్డి, జైనబ్‌లు 466 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బాణాల వసంత రెడ్డి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదల, కఠోర శ్రమ వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. విద్యార్థుల విజయానికి తోడ్పడిన అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కోదాడ హైదరాబాద్ మహిళా జూనియర్ కళాశాలకు ఫస్ట్ ఇయర్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్

### ఎంపీసీ విభాగంలో 470 కి 468 మార్కుల తో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన బోరెడ్డి వర్షిత

### ర్యాంకర్ ను అభినందించిన కళాశాల చైర్మన్..... పృధ్వీ రమణ

**కోదాడ టౌన్, ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి):**

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో కోదాడ హైదరాబాద్ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థిని బోరెడ్డి వర్షిత ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగం లో 470 కి 468 మార్కుల తో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. ఇదే కళాశాల నుండి పుల్ల రోహిణి 466 మార్కులతో స్టేట్ థర్డ్ ర్యాంకు, సోమ పంగు శర్మని 462 మార్పులు సాధించారు. బైపిసి విభాగంలో షేక్ సోనీ ఫర్ దోస్ 423 మార్కులు, కన్నె దారపు దుర్గా కావేరి 421 మార్కులు సాధించారు. విజేతలను కళాశాల చైర్ పర్సన్ పృధ్వి రమణ, ప్రిన్సిపాల్ పుల్లూరి వెంకట నారాయణ లు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇన్చార్జి బి గోవర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ కన్నయ్య, మాణిక్యం, దుర్గాప్రసాద్,ఖాసిం, వెంకన్న,మ్యాగీ, క్యాంపస్ ఇన్చార్జి రాయుడు, రవీందర్, మధు, నాంచారయ్య, ఆంజనేయులు, వెంకటేష్, వెంకట్ రెడ్డి, రూబీ, శాంతకుమారి,జోష్నా, రాజేశ్వరి లు ఉన్నారు.



# స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం

### స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో హైటెక్ చలివేంద్రం ప్రారంభం

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు



**కోదాడ టౌన్,ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):**

స్వర్ణ భారతి ట్రస్ట్ పేరిట సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హైటెక్ చలివేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ట్రస్ట్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ నాగుబండి రామ్మూర్తి, చక్క చెన్నయ్య ల జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రం వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా స్వర్ణ భారతి ట్రస్టు సభ్యులు ఎంతగానో సేవ చేస్తున్నారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం, వైకుంఠ రథం, ఉచిత వైద్య శిబిరాలు ఇంకా ఎన్నో పేదలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలందరి మన్ననలు పొందుతు నిస్వార్థంగా సేవ చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా చలివేంద్రానికి మంచినీరు, నిర్వహణకు ముందుకు వచ్చిన దాతలు చక్క హరిబాబు, వరగాని రామకృష్ణ, నాగు బండి రంగాలను ముఖ్య అతిథులు,ట్రస్ట్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నీలా సత్యనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, చారు గండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, ఇరుకుల్లా చెన్నకేశవరావు, యాదా శ్రీనివాసరావు,యాద సుధాకర్, కాటేపల్లి నరసింహారావు, వెంపటి వెంకటరమణ, పత్తి నరేందర్, కొండూరు మాధవి, వంకాయల స్వాతి, గుడుగుంట్ల సాయి, దేవరశెట్టి శంకర్రావు, మల్లేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కమిషనర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలి

### సోమిరెడ్డిపై కమిషనర్ ప్రవర్తన అభ్యంతరకరం..... పెన్షనర్ల సంఘం ధ్వజం

**కోదాడ టౌన్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):**



ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ సోమిరెడ్డి పట్ల కమిషనర్ హరికిరణ్ ప్రవర్తించిన తీరును కోదాడ ప్రాంత



ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఆదివారం కోదాడ పెన్షనర్స్ బిల్డింగ్ లో నిర్వహించిన సమావేశంలో అ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ నిజాయితీగల అధికారిపై అసభ్య పదజాలం వాడటం దురదృష్టకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కమిషనర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వోద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించిన కమిషనర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, టీఎన్జీవో అధ్యక్షులు చిరంజీవి, కోదాడ యూనిట్ ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు,అసోసియేట్ అధ్యక్షులు వరకాల జానయ్య, కార్యవర్గ సభ్యులు బాలేమియా, కోటి కోటయ్య, తదితర పెన్షనర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జూనియర్ ఇంటర్ ఫలితాలలో హాలియా విద్యార్థి స్టేట్ 2 ర్యాంక్

**హాలియా,ఏప్రిల్12(ప్రజా జ్యోతి)**



తెలంగాణ ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్ మిడియట్ ఫలితాలలో నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థి మహమ్మద్ ఇలియాస్ నల్లగొండ జిల్లా హాలియా పట్టణంలోని ఆకాంక్ష పాఠశాల కు చెందిన విద్యార్థి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయి లోనే రెండవ ర్యాంక్ సాధించాడు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించినాడు. రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థిని తల్లిదండ్రులు మహమ్మద్ కరీం,మహమ్మద్ షమీమ్,ఆకాంక్ష పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభః

నిడమనూరు, ఏప్రిల్ 12,(ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం ఇంటర్ ప్రథమ ,ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదల చేశారు.ఈసందర్భంగా ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ నిర్మల మాట్లాడుతూ నిడమనూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి నిడమనూరు మండలంలోని విద్యారంగంలో మునుపెన్నడూ లేనటువంటి అత్యుత్తమ మార్కులు ఈ ఏడాది విధ్యార్థులు సాధించారని ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ నిర్మల తెలియజేశారు. మొదటి సంవత్సరం ఫలితాలల్లో 32% శాతం,ఎంపీసీ విభాగంలో దీ.పూజిత 415/470 ,బైపీసీ లో ఏ .సిరిని 376/470 , సీఈసీ లో జి.రక్షిత 449/500 మార్కులు సాధించారు.అదేవిధంగా ద్వితీయ సంవత్సర ఫలితాలలో 66% శాతం ,ఎంపీసీ విభాగంలో పి భావన 986/1000,ఐ మేఘన 952/1000, ఏ.వర్షిత 920/1000,ఎంఈసీ విభాగంలో పి పల్లవి 877/1000,బైపీసీ విభాగంలో కే.లోకేష్ 873/1000, సీఈసీ విభాగంలో ఎ.కావ్య 781/1000 మార్కులు సాధించారు. పాఠశాల ప్రిన్సిపల్ ,అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

# కోదాడ నియోజకవర్గంలో సహకార రంగంలో అధికారుల అరాచకం:

**అన్నదాతల ఆవేదన అరణ్యరోదనేనా?**

**ట్యాగులు లేవు,మిల్లర్ల దోపిడీ ఆగదు..**

**మంత్రి ఆదేశాలను తుంగలో తొక్కిన యంత్రాంగం!**

**తక్షణమే అన్ని కేంద్రాల్లో కాంటాలు ప్రారంభించాలి.**

**ధాన్యం సేకరణకు అవసరమైన ట్యాగులను వెంటనే కేటాయించాలి.**

**మిల్లర్ల తరుగు దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**48 గంటల్లోగా తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి.**

**పాలకవర్గాలు లేక అస్తవ్యస్తమైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు..**

**ఐకెపి కేంద్రాల్లో అడుగుడుగునా అవస్థలే!**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలూ బుట్టదాఖలేనా?**

**అధికారుల తీరుపై నిప్పులు చెరుగుతున్న రైతాంగం**

**కోదాడ రూరల్, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా ఆదేశాలిచ్చినా, క్షేత్రస్థాయి అధికారులు మాత్రం ఏవో సాంకేతిక కారణాలు చెప్తూ కాలయాపన చేస్తున్నారు కోదాడ నియోజకవర్గంలో వ్యవసాయ సహకార వ్యవస్థ పూర్తిగా గాడి తప్పింది. రైతులకు వెన్నెముక్కగా నిలవాల్సిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మరియు ఐకెపి కొనుగోలు కేంద్రాలు నేడు అధికారుల ఉదాసీనతకు నిలువుటద్దాలుగా మారాయి. పాలకుల పర్యవేక్షణ కరువై, అధికారుల అహంకారం పెరిగిపోవడంతో యాసంగి సాగు చేసిన రైతన్నలు కన్నీరు మున్నీరవుతున్నారు. గత పాలకవర్గాల హయాంలో ఎంతో క్రమశిక్షణతో సాగిన ధాన్యం కొనుగోళ్లు, నేడు అస్తవ్యస్తంగా తయారవ్వడం వెనుక అధికారుల అంతర్గత కుమ్మక్కు ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అధికారుల అలసత్వం.. రైతుల అగ్నిపరీక్ష!

నియోజకవర్గంలోని సహకార సంఘాల అధ్యక్షులు, పాలకవర్గాల పదవీ కాలం ముగిసిపోవడంతో ఆ బాధ్యతలు ప్రస్తుతం అధికారుల చేతుల్లోకి వెళ్లాయి. అయితే, బాధ్యత తీసుకోవాల్సిన అధికారులు క్షేత్రస్థాయి సమస్యలను గాలికొదిలేశారు. గతంలో ప్రజాప్రతినిధులు ఉన్నప్పుడు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించేవారు. కానీ ఇప్పుడు, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు పేరుకుపోతున్నా, గొనె సంచుల కొరత వేధిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. బాధ్యత గల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించకుండా కేవలం కార్యాలయాలకే పరిమితం అవుతుండటంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

**మంత్రి, ఎమ్మెల్యే ఆదేశాలకే దిక్కులేదా?**

కోదాడ నియోజకవర్గంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు నేడు అధికారుల అరాచకానికి అడ్డాగా మారాయి. ఎన్నికైన పాలకవర్గాల పదవీ కాలం ముగియడమే ఆలస్యం.. అధికారులు తామే సర్వాధికారులమని భావిస్తూ రైతులను పాలిట శాపంగా మారుతున్నారు. ప్రజల ద్వారా ఎన్నికైన ప్రతినిధులు లేకపోవడంతో, అధికారుల మధ్య జవాబుదారీతనం కరువైంది. ప్రస్తుతం యాసంగి ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, ఐకెపి సెంటర్ల దుస్థితి అధికారుల 'నిరంకుశ' పాలనకు నిలువుటద్దంగా నిలుస్తోంది. సహకార సంఘాల ఎన్నికలు జరగకపోవడంతో ప్రభుత్వం అధికారులనే పర్సన్ ఇన్చార్జ్'లుగా నియమించింది. వీరికి క్షేత్రస్థాయిలో రైతుల కష్టాల కంటే, కాగితాల మీద లెక్కలకే ప్రాధాన్యత ఎక్కువ. ఏసీ గదుల్లో కూర్చుని నిర్ణయాలు తీసుకోవడం వల్ల ధాన్యం కుప్పల వద్ద రైతుల పడే బాధలు వీరికి కనిపించడం లేదు. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నప్పుడు వారిని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత జిల్లా సహకార అధికారి మరియు జిల్లా కలెక్టర్ పై ఉంటుంది. కానీ, కోదాడలో పరిస్థితి చూస్తుంటే ఈ ఉన్నతాధికారుల పర్యవేక్షణ కూడా నామమాత్రంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. పాలకవర్గం ఉంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలకు సమాధానం చెప్పుకోవాలనే భయం ఉంటుంది. కానీ అధికారులకు అటువంటి భయం లేకపోవడం వల్లనే ఐకెపి సెంటర్లు తెరిచి 15 రోజులైనా ఒక్క కాంటా కూడా వేయలేదు. గంటల తరబడి రైతులు రోడ్లపై రాస్తారోకో చేసినా, అధికారుల్లో చలనం లేకపోవడం వారి 'అహంకారానికి' నిదర్శనం. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పారదర్శకగా, వేగంగా పూర్తి చేయాలని పదే పదే ఆదేశిస్తున్నారు. రైతులకు ఒక్క రూపాయి నష్టం వచ్చినా సహించేది లేదని హెచ్చరిస్తున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో ఉన్న కొందరు అధికారులు మాత్రం ఈ ఆదేశాలను తమకేమీ పట్టనట్లు బేఖాతరు చేస్తున్నారు. మంత్రి ఇంత కష్టపడి నిధులు, సౌకర్యాలు కల్పిస్తుంటే, మధ్యలో ఉన్న అధికారులు మాత్రం తమ స్వార్థం కోసం రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. గత పాలకవర్గంలో ఉన్న సమయంలో ఉన్నంత బాధ్యత ఇప్పుడు అధికారుల్లో కొరవడటం గమనార్హం.



**ఐకెపి కేంద్రాల్లో అంతులేని వ్యథలు**

మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడిచే ఐకెపి సెంటర్ల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఎండలు మండిపోతున్నా కొనుగోలు కేంద్రాల వద్ద కనీసం తాగునీరు, నీడ సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను సకాలంలో మిల్లులకు తరలించకపోవడంతో సెంటర్లన్నీ బస్తాలతో నిండిపోయి కొత్త ధాన్యం పోయడానికి చోటు లేకుండా పోయింది. ఆకాశం మేఘావృతమైతే చాలు, తమ ధాన్యం ఎక్కడ తడిసి ముద్దవుతుందోనని రైతులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని గడువు ముగిసినా కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తున్నారు.

**తక్షణమే చర్యలు చేపట్టాలి**

మిల్లర్లతో అధికారులు కుమ్మక్కై తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, కోదాడ నియోజకవర్గంలో ఉన్న కొనుగోలు కేంద్రాల పనితీరును మెరుగుపరచాలి. తూకం వేసిన ధాన్యాన్ని నలభై ఎనిమిది గంటల్లోగా మిల్లులకు తరలించాలని, తరుగు పేరుతో రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది. అధికారులు తమ నిద్రమత్తు వదిలి క్షేత్రస్థాయిలో పర్యటించకపోతే, నియోజకవర్గ వ్యాప్తంగా రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్షలు చేస్తూ, రైతులకు ఇబ్బంది కలగకూడదని ఆదేశాలు ఇస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. సెంటర్లలోని అధికారులను అడిగితే.. "కాంటా పెట్టే అధికారం మాకు లేదు, మీరే నేరుగా మిల్లుల దగ్గరకు వెళ్లి అమ్ముకోండి" అంటూ బాధ్యతారాహిత్యంగా సమాధానాలు ఇస్తుండటం గమనార్హం. మంత్రి ఆదేశాలకన్నా అధికారుల సొంత నిబంధనలే రాజ్యమేలుతున్నాయా అన్న అనుమానం కలుగుతోంది. అధికారులపై 'హోజమాయేషీ' చేయాల్సిన ఉన్నతాధికారులు నిద్రమత్తు వదలాలి. మంత్రి ఆదేశాలను అమలు చేయని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా రైతుల ఆగ్రహ జ్వాలలు అధికారులను చుట్టుముట్టడం ఖాయం. సహకార సంఘాలను అధికారుల గుప్పిట్లోకి వదిలేయకుండా, రైతుల పక్షాన నిలబడే వ్యవస్థను పునరుద్ధరించాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది. సహకార సంఘం అంటే 'రైతు సొంత ఇల్లు'. కానీ నేడు అది 'అధికారుల అడ్డా'గా మారిపోయింది. ఈ పెత్తందారీ పోకడలకు ముగింపు పలకాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది.

# ఇంటర్ ఫలితాల్లో ఎంజేపీ విద్యార్థుల ప్రభంజనం

**- 93.48 శాతం ఉత్తీర్ణతతో రికార్డు**

**- సెక్రటరీ నాయకత్వం అధ్యాపకుల నిరంతర కృషితో సాధ్యం**

**- మీ కష్టానికి ప్రతిఫలంఈ విజయం**

**- హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ రవికుమార్**

నాగార్జున సాగర్,ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి

విద్యార్థుల కృషితో పాటు సమర్థవంతమైన నాయకత్వం,ఉపాధ్యాయుల నిరంతర శ్రమకు మీరు సాధించిన ఈ మార్కులు నిదర్శనం అని నాగార్జున సాగర్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ వ్యాఖ్యానించారు,తెలంగాణ ఇంటర్మీడి యట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉద్దేశించి ఆయన కళాశాల ప్రాంగణంలో మాట్లాడారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎంజేపీ కళాశాలల్లో నాగార్జున సాగర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించడం గర్వంగా ఉంది. వీూజలో శివ, దీఊూజలో సంజయ్,జజుజలో ఉదయ్ శంకర్ చూపిన ప్రతిభ అమోహం,విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడుతుంటే,వారికి తోడుగా మా అధ్యాపక బృందం కూడా కుటుంబ సభ్యుల్లా అండగా నిలబడ్డారు. అలాగే వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం సెక్రటరీ బడుగు సైదులు మార్గదర్శకత్వం ,ఆర్సీఓ స్వప్న సహకారం వల్లే మేము ఈ లక్ష్యాన్ని చేరుకోగలిగాము అని పేర్కొన్నారు. ఉదయ్ శంకర్ లాంటి విద్యార్థులు సివిల్స్ సాధిస్తామని చెబుతుంటే,శివ జేఈఈలో ర్యాంకు కొడతానని ధీమా వ్యక్తం చేస్తుంటే ఒక గురువుగా నా గుండె గర్వంతో ఉప్పొంగుతోంది. మీరు ఎక్కడి నుంచి వచ్చారన్నది ముఖ్యం కాదు,రేపు ఎక్కడికి చేరుకుంటారన్నదే ముఖ్యం. మీలాంటి పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే ఈ గురుకుల వ్యవస్థకు సార్థకత లభిస్తుంది అని ఆయన అన్నారు. మొత్తంగా 93.48%ఉత్తీర్ణత సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ,భవిష్యత్తులో వంద శాతం ఫలితాలు సాధించడమే కాకుండా, విద్యార్థులందరినీ సమాజంలో గొప్ప స్థాయికి చేర్చడమే తన ధ్యేయమని స్పష్టం చేశారు. అనంతరం టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు మిఠాయిలు తినిపించి,వారి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలలో ఉత్తమ ప్రతిభను బలిసిన విద్యార్థులు ఎంపీసీ 1గ్రూప్ లో జి. శివ 470 మార్కులకు గాను 461,మార్కులు సాధించి టాపర్గా నిలిచాడు,దీఊూజ గ్రూపులో సి హెచ్ సంజయ్ సాగర్ 440 మార్కులకు 436 మార్కులు సాధించారు,వీజుజ గ్రూప్లో జి. రోహిత్ 500 మార్కులకు 467 మార్కులు సాధించారు,జజుజ 1 గ్రూప్ బి. ఉదయ్ శంకర్ గౌడ్ 500 మార్కులకు 482 మార్కులు సాధించరు,ద్వితీయ సంవత్సరం వీూజ ఎ. గిరిబాబు 1000 మార్కులకు గాను 961 మార్కులు సాధించారు,దీఊూజ గ్రూప్ లో జి. జయశంకర్ 1000 మార్కులకు గాను 975 అత్యుత్తమ మార్పులు సాధించాడు. వీజుజ గ్రూప్ లో సి. రూపక్ 1000 మార్కులకు గాను 866 మాకు సాధించారు,జజుజ గ్రూప్ లో టీ. అభిలాష్ 1000 మార్కులకు గాను 942 మార్కులతో ప్రతిభ చాటారు. మొదటి సంవత్సరంలో 94%,ద్వితీయ సంవత్సరంలో 92.7% ఉత్తీర్ణతతో మొత్తంగా 93.48% ఫలితాలు సాధించి కళాశాల జిల్లాలోనే అగ్రగామిగా నిలిచింది. ళ7:24 ాపీ, 4/12/2026ి ం91 94921 88290: జుఅవ

# రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరు ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మార్కెట్ యార్డులో మరి ధాన్యం కొనుగోలు కేంద్రము ప్రారంభించి సందర్భంగా మాట్లాడుతూ మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల నుంచి ధాన్యం సేకరించే విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు ధాన్యాన్ని శుభ్రంగా తేమశాతం సరైన స్థాయిలో ఉంచి తీసుకురావాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలో డబ్బులు త్వర త్వరగా జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్,టౌన్ అధ్యక్షు లు ఎజాస్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ మండల అధ్యక్షుడిగా నాగం సుధీర్ రెడ్డి..

నూతనకల్.. ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):

నూతనకల్ లైన్స్ క్లబ్ 2026- 2027 లయని స్లిక్ మండల అధ్యక్షుడిగా నాగం సుధీర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా బై రవీందర్ కోశాధికారిగా మేడిపల్లి శీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ క్లబ్ అధ్యక్షులు బందు కృష్ణయ్య ఆదివారం తెలిపారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సుధీర్ రెడ్డి




మాట్లాడుతూ ప్రాంతాలలో లయన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలకు చేరువయ్య విధంగా నిర్వహించి ప్రజలకు అవసరమయ్యే సేవలను లైన్స్ క్లబ్ ద్వారా అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏలేటి నారాయణరెడ్డి షేక్ నాగుల్ మీరా షాబాద్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యం

### మాచిరెడ్డిపల్లి సర్పంచ్ వద్దె వెంకన్న

నాగారం ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి.

ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు మాచిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వద్దె వెంకన్న. మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా కొన్ని కాలనీలకు తాగునీరు అందించడానికి పైపులైన్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అది గమనించిన సర్పంచి వద్దె వెంకన్న తాగునీటి సమస్య పరిష్కారానికి నూతన పైపులైను నిర్మాణం చేపట్టారు.అందుకొరకు తానే స్వయంగా దిగి పైపులైను తీసి పైపులు వేసి ఇంటింటికి నూతన నల్ల కనెక్షన్ ఇప్పించారు దీంతో గత కొన్ని సంవత్సరాలుగా తాగనీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న బీసీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అందుకు సర్పంచ్ వద్దె వెంకన్నను గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భవిష్యత్తులో తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు శాశ్వతంగా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు నీటి వృధాను తగ్గించి నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలు విద్యార్థులు అధైర్యపడవద్దు. ఎస్ ఐ

నాగారం ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి.

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యార్థుల పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి అని విద్యార్థులు ఆధైర్య పడవద్దు అని ఎస్సై చిరంజీవి అన్నారు. ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పరీక్షల్లో తప్పిన



విద్యార్థులు ఆధైర్య పడవద్దు అని పరీక్షలో ఒకసారి తప్పితే మరోసారి రాసుకునే అవకాశం ఉంటుందని జీవితం ఒకసారి కోల్పోతే మళ్ళీ తిరిగి రాదని అన్నారు. తొందరపడి విద్యార్థులు ఎటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటూ విద్యార్థులను అనుక్షణం గమనించాలని కోరారు. విద్యార్థులు ఆత్మస్థైర్యం తో తిరిగి సప్లమెంటరీ పరీక్షల్లో కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

# ఇంటర్ ఫలితాలలో తుంగతుర్తి విద్యార్థుల హవ

తుంగతుర్తి, ఏప్రిల్ 12,(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ బోర్డు ప్రకటించిన పరీక్ష ఫలితాలలో తుంగతుర్తి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు.బాలుర కంటే బాలికలే ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల, తెలంగాణ గిరిజన బాలికల కళాశాల, తెలంగాణ బీసీ గురుకుల పాఠశాల, మైనారిటీ గురుకుల పాఠశాలలో నేడు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయా కళాశాల ప్రిన్సిపాల్ లు తెలిపారు.మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి మొదటి సంవత్సరం పరీక్షకు మొత్తం 71 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 45మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 63 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో మొత్తం 55 మంది విద్యార్థులకు గాను 44 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 80% ఉత్తీర్ణత పొందారు, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో మొదటి సంవత్సరం సీఈసీ ,హెచ్ఈసి గ్రూపుల గాను 49 మంది విద్యార్థుల గాను 38మంది విద్యార్థులు పాసై 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో హెచ్ ఇ సి, సీఈసీ విభాగంలో మొత్తం విద్యార్థులు 53 మంది గాను 46 మంది విద్యార్థులు పాసై 87% సాధించారు. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో 32 విద్యార్థుల గాను 32 మంది పాసై 100% ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణ గురుకుల గిరిజన బాలికల కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 20 మంది గాను 11 మంది విద్యార్థులు పాసై 65 శాతం, బైపీసీ విభాగంలో 18 మంది గాను 12 మంది విద్యార్థులు పాసై 67% ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో మొత్తం విద్యార్థులు 17 మంది గాను 15 మంది విద్యార్థులు పాసై 88.2% ఉత్తీర్ణత సాధించారు. బైపీసీ విభాగంలో 34 మంది విద్యార్థులకు 34 మంది విద్యార్థులు పాసై 100% రిజల్ట్ సాధించారు. సీఈసీ విభాగంలో 30 మంది విద్యార్థుల గాను 19 విద్యార్థులు పాసై 63.2% సాధించారు. తెలంగాణ రాష్ట్ర బాలుర రెసిడెన్షియల్ గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరం మొత్తం విద్యార్థులు 67 మంది విద్యార్థుల కు 60 ఉత్తీర్ణత సాధించగా,ద్వితీయ సంవత్సరంలో 61 మంది విద్యార్థుల కు గాను 60 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.ఈ మేరకు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు సంధ్యారాణి, కృష్ణ, అరుణ, రాజా మోహన్ రావు, ఉమా రెడ్డి విద్యార్థులను అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో పసునూరు మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం.

**నాగారం ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించినారు అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు తెలిపారు. ఆదివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ సెకండ్ ఇయర్ లో గుగులోతు నవీన్ 1000 మార్కులకు 938 మార్కులు,బైపీసీలో మల్లెపాక శృతి 1000 మార్కులకు 965,సిఈసి లో మాతంగి సుచిత్ర 1000 మార్కులకు 730 మార్కులు సాధించగా ప్రథమ సంవత్సరం ఎంపీసీలో దగ్గుల సాత్విక్ 470 కి గాను 462 మార్కులు,బైపిసి లో మద్దికుంట లక్షిత 440 మార్కులకు 423 మార్కులు,సీఇసీ లో ఎలగందుల సాయుధ సాహిత్య నేత 500 మార్కులకు 483 మార్కులు సాధించారు. ఈ ఫలితాల్లో ప్రథమ స్థానంలో మార్కులు పొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.




# అన్నదాతల ఆవేదన పట్టదా?

## నెల రోజులుగా ధాన్యం కుప్పలపైనే కావలి!

## కోదాడలో ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించిన బీజేపీ నాయకులు..

## వెంటనే కొనుగోలు ప్రారంభించకపోతే పోరాటం తప్పదని హెచ్చరిక

**కోదాడ రూరల్ ఏప్రిల్ 12 ( ప్రజాజ్యోతి ):**

రైతు పండించిన ధాన్యం గిట్టుబాటు ధరతో అమ్ముడుపోవాలంటే నెలల తరబడి వేచి చూడాలా? ఆకాశం మేఘావృతమైతే అన్నదాత గుండె ఆగాల్సిందేనా? అంటూ బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో చిమిర్యాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం బీజేపీ మండల అధ్యక్షులు గాదరి పుల్లారావు నేతృత్వంలో పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

### నెల రోజులుగా కొనుగోళ్లు నిల్!

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ, రైతులు పంట కోతలు కోసి కల్లాల్లో ధాన్యం ఆరబోసి నెల రోజులు గడుస్తున్నా, ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం అత్యంత దారుణమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశుల వద్ద రైతులు కంటిమీద కునుకు లేకుండా కాపలా కాస్తున్నారని, ప్రభుత్వం మొండివైఖరి వీడి వెంటనే తూకాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

### ఉరుములు,మెరుపులు, అన్నదాతల కన్నీళ్లు!

మారుతున్న వాతావరణ పరిస్థితులు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని శ్రీనివాసరావు పేర్కొన్నారు. అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి ముద్దయి, అటు గిట్టుబాటు ధర రాక, ఇటు పెట్టుబడి ఊడ్చుకుపోయి రైతులు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జాప్యం వల్లే అన్నదాతలు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని ధ్వజమెత్తారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలైన తాగునీరు, నీడ, టార్పాలిన్ల సౌకర్యం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు మండిపడ్డారు. అధికారులు వెంటనే స్పందించి మౌలిక వసతులు కల్పించడంతో పాటు, మిల్లులకు ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎరగని కళావతి, జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు ఎరగని రాధాకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి బోయిన జ్ఞానేంద్ర, మండల ఉపాధ్యక్షులు భూమా శ్రీనివాస్, జాబ్బెట్టి పూర్ణయ్య, ఎస్సీ సెల్ నాయకులు గుండెపంగు సైదులు, బంగారయ్య, బాబు మరియు రైతులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# నూతన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్



**ఆలేరు ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శాయిగూడెం గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి (ఎణజ) నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఇందులో కమిటీ అధ్యక్షులు గా చింతకాయల శ్రీనివాస్ , గౌరవ అధ్యక్షులు గా గ్రామ సర్పంచ్ గ్యార కవిత సంపత్ ,గంగాధరి సత్తయ్య ,ఉదరి ఆంజనేయులు , ఉపాధ్యక్షులు గా బైరి మహేందర్ ,ముందేపాక రత్నాకర్, ప్రదాన కార్యదర్శి కుండె గణేష్ ,కోశాధికారి బీమగాని వెంకటేష్ ,ఉప కోశాధికారిగా మైల సాయిమలయ్య, కార్యదర్శి రామోజు రమేష్ అలేటి వెంకటేష్, బొప్పాపురం పరశురామ్ గంగాదారి పరమేష్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన నారాయణ కాలేజ్ విద్యార్థులు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి)**

:ఇంటర్ పరిక్ష ఫలితాలలో నారాయణ కాలేజ్ సూర్యాపేట విద్యార్దులు ప్రథమ సంవత్సరం ఎంపిసి నందు ముగ్గరు విద్యార్దినులు కన్నెకంటి రుత్విజ, జాహ్నవి, షెక్ ముని బానాజ్ లు 470 కి గాను 468 మార్కులు సాధించి నారాయణ కాలేజ్ సూర్యాపేట బ్రాంచ్ ని అగ్రస్ధానంలో నిలిపారని కళాశాల



ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రకాష్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్ధిని కోటమర్తి సాత్విక 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించి రాష్ట్ర స్ధాయి ర్యాంకు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాల యాజమాన్యం, అద్యాపకులు, విద్యార్దుల తల్లిదండ్రులు మరియు విద్యార్దుల సమిష్టి కృషితో ఈ విజయం సాధ్యం అయిందని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రకాష్ తెలిపారు.కళాశాల డీన్ కోట శ్రీనివాస రెడ్డి,ఎజిఎం మందడి సోమి రెడ్డి మాట్లాడుతూ విద్యార్దులు ఇటువంటి విజయాలు తమ జీవితం లో మరిన్ని సాదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపక,అద్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంక్ సాధించిన సోమపంగు శర్మని

కోదాడ టౌన్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):



కోదాడనేడు విడుదలైన జూనియర్ ఇంటర్ ఫలితాలలో కోదాడ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన సోమపంగు శర్మని 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించి రాష్ట్రస్ధాయిలో ప్రతిభ కనబరిచారు. శర్మని తల్లి నడిగూడెం కేజీవీబీ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తుండగా తండ్రి నాగరాజు ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ పిల్లలను ఉన్నతంగా చదివించాలని భావించారు, తల్లిదండ్రుల కష్టాన్ని చూసి జీవితంలో ఉన్నత స్ధాయికి ఎదగాలని కష్టపడి చదివి రాష్ట్రస్ధాయిలో ప్రతిభ కనబరచటం పట్ల కళాశాల యజమాన్యం, మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతోపాటు పట్టణంలోని పలువురు శర్మనీకి ప్రశంసలు అందజేశారు.

# గ్రామీణస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి.. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన కరస్పాండెంట్



**నూతనకల్.. ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):**

ఇన్స్పైర్ ఐఐటి ఒలంపియాడ్ స్టేట్ ఎక్సెన్స్ అవార్డులకు మండల కేంద్రానికి చెందిన నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికై ఆదివారం హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో మంత్రి కొండ సురేఖ వరంగల్ వెస్ట్ జోన్ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు ప్రశంసా పత్రం అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణస్థాయి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో అవార్డులు ప్రశంస పత్రం రావడం ఆనందంగా ఉందని తెలిపారు.. భవిష్యత్తులో ఇంకా ఉత్తమ అవార్డులు పొందే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలిపారు.. ఈ సందర్భంగా అవార్డులు పొందిన విద్యార్థులను శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.. ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎన్ ఆర్ ఎస్ విద్యార్థుల ప్రభంజనం

# ఫస్ట్ ఇయర్ లో వరుస స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు

**ఇంగ్లీష్ లో 100 కు100మార్కులుసాధించిద్యార్థిసెకండ్ ఇయర్ లోఅత్యుత్తమ మార్కులతో ప్రతిభ**

కోదాడ టౌన్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):
కోదాడ: ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ పరీక్ష ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ఆర్ఎస్ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఫస్ట్ ఇయర్ లో వరుసగా 468, 467, 466, 465 మార్కులు సాధించి మార్కులు సాధించి వరుస స్టేట్ ర్యాంకులు సాధించారు. కాలేజ్ కు చెందిన వేముల వెంకట విశాల్ 468 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించాడు. 467 మార్కులతో డి. చరిష్మా, ఎస్. విమల లు స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించాడు. వైష్ణవి 466, అంజనీ 465 లు మార్కులు సాధించారు. బై పీ సీ విభాగంలో వీరు 432 మార్కులు సాధించాడు. సెకండ్ ఇయర్ లో అమృత సుధా వర్షిణి 988, లక్కం రక్షిత 987, ఎరబోలు శరణ్య 986 మార్కులు సాధించారు. ఇంగ్లీష్ పేపర్ లో 100 మార్కులు సాధించిన విద్యార్థి....
ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ పేపర్ లో కాలేజ్ కి చెందిన ఎస్. విమల 100కు 100 మార్కులు సాధించి రికార్డ్ సృష్టించింది. తొలిసారిగా ఇంగ్లీష్ పేపర్ లో 100 కు 100 మార్కులు సాధించడం తమ కాలేజ్ కు గర్వకారణమని ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. ఈ ఫలితాల మాదిరిగానే జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్డ్, నీట్ పరీక్షలలో జాతీయ స్థాయి ర్యాంకు లు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా కాలేజ్ లో



జరిగిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల రావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ , పీ ఆర్ వో మల్లికార్జున రావులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ లెక్చరర్లు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి):శనివారం ప్రకటించిన ఇంటర్ పరిక్ష ఫలితాలలో జూనియర్ ఇంటర్ ఎంపిసి లో తమ కాలేజి విద్యార్థులు శివాని,పృద్వితేజలు 470 మార్కులకు గాను 468 మార్కులు సాదించారని,సింధు 467మార్కులు సాదించిందని ప్రతిభ కాలేజ్ సెక్రటరీ,కరస్పాండెంట్ వెంకటరెడ్డి,ప్రిన్సిపాల్ సత్యం బాబు తెలిపారు. 32 మంది విద్యార్థులు 460 కి పైగా మార్కులు సాదించారని వారు తెలిపారు.బైపిసి విభాగంలో స్టేట్ ర్యాంక్ 440 మార్కులకు బిందు శ్రీ కి 436 మార్కులు,సందీప్ 435, స్ఫూర్తికి 434 మార్కులు వచ్చాయని చెప్పారు. 105 మంది విద్యార్థులు 400 కి పైగా మార్కులు సాదించారని వారు తెలిపారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి ఫలితాలలో 1000 మార్కులకు గాను కోన సంజన 994 , ప్రణతి, సానియా, ప్రవల్లిక లు 992 మార్కులు సాదించారని వారు తెలిపారు.బైపిసి విభాగంలో కావేటి వైష్ణవి 983,అఖిల 980



మార్కులు వచ్చాయని చెప్పారు. 121 మంది విద్యార్థులు 900 కు పైగా మార్కులు సాదించారని వారు తెలిపారు. ఇంతటి అద్బుతమైన విజయం సాధించిన విద్యార్ధిని,విద్యార్థులకు ,తల్లిదండ్రులకు,అద్యాపకులకు ధన్యవాదములు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ విద్యార్థులు ప్రభంజనం..

**నల్గొండ ఏప్రిల్ 12**

(ప్రజా జ్యోతి): బైపీసీ విభాగము లో 995,994 ఎంపీసీ విభాగం లో 992 ,991 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎస్ఆర్ నల్లగొండ పీజేసీ బ్రాంచ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించారు. ఎంపీసి ఫస్ట్ ఇయర్ లో జీలకుంట్ల నమిక ఆకవరం శివాని విద్యార్థినులు 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర ర్యాంకు సాధించారు. అదే విధంగా కొలగట్ల నవనీత 466, శీలం నిశాంత్ 465, శ్రీ చరణ్ 465, కొప్పు కృత్య 465, జోగు మధు కిషోర్ 465 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు. అదే విధంగా బైపిసి ప్రథమ సంవత్సరంలో పసుపులేటి కిర్తన 440 మార్కులకి గాను 437 మార్కులు సాధించి స్టేట్ అత్యుత్తమ ర్యాంకు సాధించింది. అదే విధంగా కన్నెకంటి శ్రీనిధి 436, వేముల వికాస్ క 434, మేక సౌమ్య 432 మార్కులు



సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను నర్సింగ్ సాయి కిరణ్ 995 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకు సాధించారు. అలకుంట్ల అనూష క 994, ఎంపీసీ విభాగంలో ఎర్ర మాద జ్ఞానేశ్వర్ 992 మార్కులు సాధించాడు. వీరమళ్ళ రమ్య 991, కాసర్ల శ్వేత 990, గంధమల్ల విష్ణు వర్ధన్ 988, పువటి సాయి ప్రతాప్ 987 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చారు. విద్యార్థులను ఎస్ ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఏనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి సీఈఓ సురేందర్ రెడ్డి, ఎకడమిక్ డీన్ భరత్ రెడ్డి నల్లగొండ జోనల్ ఇంచార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ మనోజ్ రెడ్డి అధ్యాపకులు అభినందించారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు కర్నే అరవింద్ గుండెపోటుతో మృతి

## మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ సోదరుని కుమారుడు అరవింద్

## సంస్థాన్ నారాయణపురం లో విషాదఛాయలు

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 12, ( ప్రజాజ్యోతి ) : బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ సోదరుని కుమారుడు బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు కర్నే అరవింద్ ఆదివారం గుండెపోటుతో మరణించాడు. అరవింద్ సొంత బావమరిది పెళ్లి వేడుకలలో ఉండగా హఠాత్తుగా గుండె పోటు వచ్చి కింద పడిపోయాడు. గమనించిన బంధుమిత్రులు ఆసుపత్రికి తీసుకువెళ్లే వరకే అరవిందు మృతి చెందాడు. స్వగ్రామం సంస్థాన్ నారాయణపురం అయినా కర్నే అరవిందు కుటుంబం కొన్నేళ్లుగా ఇబ్రహీంపట్నం లో నివాసం ఉంటున్నారు. ఇబ్రహీంపట్నం నుంచి కర్నే అరవింద్ యువజన నాయకునిగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ గుర్తింపును పొందారు. టిఆర్ఎస్ యువజన విభాగం నాయకునిగా కర్నే అరవింద్ పార్టీ కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ లా వరకు పార్టీలో గుర్తింపును తెచ్చుకున్నారు. యువజన నాయకునిగా పార్టీ కార్యక్రమాలతో పాటు టీవీ డిబేట్లోనూ, సోషల్ మీడియాలో చురుకుగా పాల్గొంటూ పార్టీ కార్యక్రమాలను సిద్ధాంతాలను వివరించేవాడు. ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డికి ప్రధాన అనుచరునిగా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ నాయకునిగా ప్రజలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాడు.



**సంస్థాన్ నారాయణపురం లో విషాదఛాయలు...**

బిఆర్ఎస్ యువజన విభాగం నేత కర్నే అరవింద్ ఆకస్మిక మృతి తో సొంత గ్రామం సంస్థాన్ నారాయణపురం లో విషాద ఛాయలు నెలకొన్నాయి. మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ సోదరుని కుమారుడైన అరవింద్ బాబాయి బాటలో నడుస్తూ టిఆర్ఎస్ పార్టీలో మంచి గుర్తింపును తెచ్చుకున్నాడు. పుట్టి పెరిగిన స్వగ్రామంలో అరవిందు మరణించడం పట్ల పార్టీ నాయకులు ప్రజలు తోటి స్నేహితులు జీర్ణించుకోలేకపోతున్నారు. చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించడం కుటుంబానికి పార్టీకి తీరని అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఇంటర్ ఫలితాల్లో గీతాంజలి జూనియర్ కళాశాల ఘన విజయం

**నల్గొండ ఏప్రిల్ 12**

(ప్రజా జ్యోతి): ఆదివారం విడుదలైన తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో, నల్గొండలోని గీతాంజలి జూనియర్ కళాశాల రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలతో విజయ పతాకాన్ని ఎగురవేసింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు-సాధించిన మా విద్యార్థులు. ప్రథమ సంవత్సర ఎంపీసీ విభాగం 470 మార్కుల గాను సందీప్ రెడ్డి 466, షేక్ సానియా466, తులసి 466, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన మా విద్యార్థులు. ద్వితీయ సంవత్సర ఎంపీసీ విభాగంలో1000 మార్కుల గాను అర్పిత 994, శ్వేత 993, శ్రీవిద్య 992, ఉమారాణి 992, సాయిమాధురి 991, అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించి, అభినందించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపక బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఇంటర్ ఫలితాల్లో అన్నారిగూడెం విద్యార్థుల ప్రభంజనం......




**మోతె ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి ):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన పరీక్ష ఫలితాల్లో మోతె మండలం పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన మాద గాని వీరబాబు కుమార్తె వర్ష ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేసి 470 కి 467 మార్కులు, కొత్త వెంకన్న కుమార్తె సాయి హర్షిత 470 కి 463 మార్కులు, ఆదినారాయణ కుమారుడు ఆలకుంట్ల ముఖేష్ 1000 మార్కులకు 993 మార్కులు సాధించారు.రాష్ట్రస్థాయి ర్యాంకు సొంతం చేసుకున్న విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో గౌతమి కళాశాల ప్రభంజనం..

**నల్గొండ టౌన్ ఏప్రిల్ 12**

(ప్రజా జ్యోతి): ఆదివారం ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో నల్గొండ పట్టణానికి చెందిన గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి పట్టణ కీర్తిని చాటి చెప్పారు.?ముఖ్యంగా ఎంపీసీ విభాగంలో విద్యార్థినులు పోటాపోటీగా ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు జె అనూష 992, శ్రీ చరణ్ 992, తేజస్విని 991, ప్రథమ సంవత్సర ఎంపీసీ విభాగంలో 470 మార్కులు గాను కె సుదీక్ష 468, కే హాసిని 468, బుర్రి కావేరి 468, బైపీసీ ప్రథమ సంవత్సర విభాగంలో జ్యోతిక 438, రేష్మ దేవి 437, బైపీసీ ద్వితీయ సంవత్సరంలో వి ప్రణవిక 993, స్వాత్విక 992 సాధించి తమ సత్తా చాటారు. మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలిచారు.?విద్యార్థినుల అద్భుత విజయం పట్ల తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. చేస్తున్నారు. కఠిన శ్రమ, క్రమశిక్షణతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించిన అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. గౌతమ్ విద్యాసంస్థ డైరెక్టర్లు కాసర్ల వెంకటరెడ్డి, చల్ల వెంకటరమణ, కొమ్మిడి రఘుపాల్ రెడ్డి, పుట్ల వెంకటరమణ రెడ్డి లు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు శుభాకాంక్షలు తెలిపారు.



గౌతమి కాలేజీ విద్యార్థుల ప్రభంజనం

# ఇంటర్ ఫలితాలలో జయ కాలేజ్ విజయకేతనం

జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జయ కాలేజ్ లో ఆదివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో జయ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో జయకేతనం ఎగరవేశారు.ఎంపీసీ విభాగంలో టీ భూమిక, జి శివమణి,బి సాయి సిరి, ఏ మహిజ,జి నిత్యశ్రీ, ఎల్ సంజన, ఎం అనన్య, సాయి లిక్షిత, మాధురి, సాయి చర్విత, సాయి హర్షిత, 467 మార్కులు, సాయి ప్రణవి, భావన, దీక్షిత, మాన్విత, సంజన 466 మార్కులు, విశ్వ సేనగౌడ్, సాయి రెడ్డి, హాసిని, చరణ్య, 460 కి పైగా 43 మంది, 450 కి పైగా 84 మంది విద్యార్థులు మార్కులు సాధించారు.

**ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాలలో**

ఎంపీసీ విభాగంలో డి సిరి 994, జి. శ్రీనిక 992, ఎం బవ్యశ్రీ 992, ఎస్ అశ్వర్ధన్ 991, జి మనో వర్షిత 991, ఎండి ముస్కాన్ 990, సిహెచ్ జయశ్రీ 989, ఎస్కె షాదియా ఇర్ఫాన్ 988, జి శ్రీజ 988, డి వెన్నెల 988, ఎం తీర్థశ్రీ 988, తేజస్వి 987 ఎన్ శ్రీలక్ష్మి 987, కే శ్లేష్మా 987, ఎన్ హరిణి 985, ఎం తేజస్విని 985, ఎస్ కె నేహా 984, ఏ వినయ్ 984, జి లాస్య 984, బి జ్ఞాన సాయి 983, ఎం దయ సాగరాచార్యులు 983, వి గౌతమ్ కుమార్ 982 ఎన్ సందీప్తి 982, కె శశిధర్ రెడ్డి 981, సిహెచ్ ల్యూసివెన్సీ 981, కే గౌతమి 981, ఎం నవ్య శ్రీ 981, ఎం నవ్యశ్రీ 981, వై హరీనా శర్మ 981, బి నవనీత 980 అలాగే 980 కి పైగా 32 మంది 950 కి పైగా 109 మంది విద్యార్థులు మార్కులు సాధించారు.బైపిసి విభాగంలో కే శ్రుతి 985, జే మానస 981, జే శ్రీ నిత్య 980 మార్కులు




సాధించారు. విద్యార్థులను,కృషి చేసిన అధ్యాపకు బృందాన్ని సహకారం అందించిన తల్లిదండ్రులను కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్,డైరెక్టర్లు బింగి జ్యోతి,జిల్లా పద్మాలు అభినందించారు.

# అంబేద్కర్ యూత్ సేవలు అభినందనీయం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రం కుడ కుడ కు చెందిన అంబేద్కర్ యూత్ వారి ప్రజా సేవలు అభినందనీయమని 2వ వార్డ్ కౌన్సిలర్ తన్వీర్ హుస్సేన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గునగంటి వంశీలు అన్నారు.ఈరోజు పట్టణ కేంద్రం కుడకుడ లో పడిదల తిరుపయ్య లక్ష్మపాక ప్రణీత్ మహాజన్ జ్ఞాపకార్థం అంబేద్కర్ యువజన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి వారు మాట్లాడారు.యువకులు నేడు డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నిరంతరం ప్రజలతో మమేకమై ఉంటే సామాజిక దురాచారాలకు దూరంగా ఉండవచ్చునని నిరంతరం ప్రజాసేవలో ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ నాయకులు శేఖర్, శివ,కిషోర్, లోకేష్, సిద్ధు ,స్టాలిన్ ,రాకేష్ ఏసు తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 12, ( ప్రజాజ్యోతి ) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో సత్తా చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో మహమ్మద్ అసద్ షరీఫ్ 1000 కి గాను 97 7 మార్కులు సాధించి కళాశా పర్గా నిలిచాడు. అసలు జేఈఈ మెయిన్స్ లోనూ రాణించాడు. బైపీసీ విభాగంలో ఎం దీక్షిత 972 మార్కులు సాధించింది. సీఈసీ విభాగంలో వెంకటేష్ 805 మార్కులు సాధించాడు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో బత్తుల అంజలి 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది. కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 113 మంది పరీక్షలు రాయగా 95 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో 117 మంది విద్యార్థులకు గాను 92 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మాతేశ్వరి ప్రకటించారు. ఎక్కువ మార్కులు సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.



# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుంది

## పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**చివ్వెంల ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):**

ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం చివ్వెంల మండలం గుంజలూరు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు తరావత్ వీరన్న నాయక్ తో కలిసి లబ్ధిదారులు మోలుగూరి ప్రభావతి ప్రభాకర్ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని చెప్పి పదివేలు గత ప్రభుత్వం ఒక్కటైనా పక్కా ఇల్లు ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఏడాది నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్ల చొప్పున మంజూరు చేసి ప్రతి పేదవారికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రజా ప్రభుత్వ దయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంజలూరు సర్పంచ్ బొల్లికొండ సైదులు, ఉప సర్పంచ్ దొనకొండ పావని మహేష్, వార్డ్ సభ్యులు కొప్పు సైదులు, కొనకంచి మల్లయ్య పెదపోలు చందన, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ అమరారపు శ్రీనివాస్, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ల రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజాద్ అలి, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, సేవదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పడిదల రవి కుమార్, నాగు నాయక్, చింత నవీన్, వెంకటయ్య, దారోజు భాగ్యరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దొనకొండ వీరయ్య, మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య, నాయకులు వీరబోయిన అశోక్, వీరబోయిన వీరయ్య, వీరబోయిన ప్రశాంత్, దారోజు కోటయ్య, బొజ్జ పాపి రెడ్డి, మొలుగురి మైసయ్య, మొలుగురి పుల్లయ్య, మొలుగురి వెంకన్న, బొల్లికొండ శరత్, బొల్లికొండ లింగయ్య, కొప్పు భద్రాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో నారాయణ జూనియర్ కళాశాల ఘన విజయం..




**నల్గొండ టౌన్ ఏప్రిల్ 12**

(ప్రజా జ్యోతి): ఆదివారం విడుదలైన తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో, నల్గొండలోని నారాయణ జూనియర్ కళాశాల రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలతో విజయ పతాకాన్ని ఎగురవేసింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు- సాధించిన మా విద్యార్థులు. ప్రథమ సంవత్సర ఎంపీసీ లో 470 కి బి. సింధు 468 , వి. శ్రీ వర్షిత 468, వి. దేవి శ్రీ 467, జి. వాగ్దేవి 467, జె. తరుణి, ఆర్. మేఘన 466, పి. రుతిక్ 466, షోయబ్ 466 సాధించారు. ప్రథమ సంవత్సరం బైపిసి లో 440 కి గాను సిహెచ్. మీనాక్షి 436, ఎండి. నుజాహత్ 435 అలాగే, మొదటి సంవత్సరంలో 50 మంది 400 కంటే ఎక్కువ స్కోర్ సాధించారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన మా విద్యార్థులు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో 1000 మార్కులకి ఎ. సింధు 996 ,రాష్ట్ర ప్రథమం, ఎ. శ్రీవల్లి 991, ద్వితీయ సంవత్సర బైపిసి లో పూజిత 992 అలాగే, రెండవ సంవత్సరంలో 20 మంది 980 మార్కులకు పైగా సాధించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థులు, డీన్, ఏజీఎం, ప్రిన్సిపాల్, ఏఓ, వైస్ ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపక బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రగతి కళాశాల ప్రభంజనం

**నల్గొండ ఏప్రిల్ 12**

(ప్రజా జ్యోతి): ఆదివారం ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో నల్గొండ పట్టణానికి చెందిన ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి పట్టణ కీర్తిని చాటి చెప్పారు.?ముఖ్యంగా ఎంపీసీ విభాగంలో విద్యార్థినులు పోటాపోటీగా ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను పి చన్విత 994, ఎం శ్రీవల్లి 994, ఎన్ శ్రీ సాయి తులసి 993, ఎం శృతి 993, ప్రథమ సంవత్సర ఎంపీసీ విభాగంలో 470 మార్కులు గాను సిహెచ్ హరీష్ ఆ 468, ఎం చరణ్ 468, ఆర్ శృతి 468, బైపీసీ విభాగంలో జి సుదీప్తి 437 సాధించి తమ సత్తా చాటారు. మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలిచారు.?విద్యార్థినుల అద్భుత విజయం పట్ల తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చేస్తున్నారు. కఠిన శ్రమ, క్రమశిక్షణతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించిన అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.




కళాశాల చైర్మన్ చందా కృష్ణమూర్తి, డైరెక్టర్లు నరేందర్ బాబు, శశిధర్ రావు, చంద శ్రీనివాస్, పైల రమేష్ రెడ్డి లు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ వేదాంతా విద్యార్థుల ప్రభంజనం..

నల్గొండ ఏప్రిల్ 12

(ప్రజా జ్యోతి): ఆదివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలతో నల్గొండ పట్టణంలోని శ్రీ వేదాంత జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావ్, విద్యార్థులను, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మంచి ఫలితాలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ ఎం . దివ్య , 993/1000. బి . మీనాక్షి 981/1000, ఇంటర్ బైపిసి ఎం . రేణుక 980/1000. టీ .వైష్ణవి 977/10000,ఇంటర్ ఫస్టు ఇయర్ ,పి.కృంటకీ స్నీ 465/477.శివాన 464/440, పి ప్రణిత 461/470. ఇంటర్ సెకండియర్ నవ్య 430/440, డి నిరూపమా 427/440 అద్భుత ఫలితాలు సాధించిన , విదార్థులను. కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ ఆట శ్రీనివాసరావు మరియు అధ్యాపక బృందం రఘు కళ, సైదులు ,కస్తినా,డిబాబు కవి, పాల్గొన్నారు. ఇంతటి ఘన విజయం సాధించడానికి కృషిచేసిన అధ్యాపక బృందానికి విదార్థులకు, సహకరించిన తల్లి తండ్రులకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఇంటర్ ఫలితాల్లో ప్రగతి కళాశాల ప్రభంజనం

**నల్గొండ ఏప్రిల్ 12**

(ప్రజా జ్యోతి): ఆదివారం ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో నల్గొండ పట్టణానికి చెందిన ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి పట్టణ కీర్తిని చాటి చెప్పారు.?ముఖ్యంగా ఎంపీసీ విభాగంలో విద్యార్థినులు పోటాపోటీగా ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను పి చన్విత 994, ఎం శ్రీవల్లి 994, ఎన్ శ్రీ సాయి తులసి 993, ఎం శృతి 993, ప్రథమ సంవత్సర ఎంపీసీ విభాగంలో 470 మార్కులు గాను సిహెచ్ హరీష్ ఆ 468, ఎం చరణ్ 468, ఆర్ శృతి 468, బైపీసీ విభాగంలో జి సుదీప్తి 437 సాధించి తమ సత్తా చాటారు. మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలిచారు.?విద్యార్థినుల అద్భుత విజయం పట్ల తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చేస్తున్నారు. కఠిన శ్రమ, క్రమశిక్షణతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కొనియాడారు.



విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించిన అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల చైర్మన్ చందా కృష్ణమూర్తి, డైరెక్టర్లు నరేందర్ బాబు, శశిధర్ రావు, చంద శ్రీనివాస్, పైల రమేష్ రెడ్డి లు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యక్తిపై కత్తితో దాడి .. తీవ్ర గాయాలు





**మిర్యాలగూడ, ఏప్రిల్ 12,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని కేశవ నగర్ లో గంగవరపు శ్రీనివాస్ పై తిప్పర్తి మండలం ఇండ్లురు కు చెందిన మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తి కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు బాధితుడు శ్రీనివాస్ వెంకట సాయి సాల్వెంట్ మిల్లులో మిల్ డ్రైవర్ గా పని చేస్తుంటాడు. ఆదివారం ఇంటిలో ఉన్న సమయంలో మధుసూదన్ రెడ్డి శ్రీనివాస్ ను బయటకు పిలిచి కత్తితో దాడి చేసి పారిపోయాడు. దీంతో శ్రీనివాస్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. భయంతో అతను వేసిన కేకలు గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించగా చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. సంఘటనకు కారణాలపై సమాచారం అందుబాటులో లేదు. సంఘటనపై బాధితుడి భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, నిందితుడు పరారీలో ఉన్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

# అసమానతలను తొలగించడమే కమ్యూనిస్టు లక్ష్యం.

నార్కట్ పల్లి, ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి ): సమాజంలో ఉన్న అసమానతులను తొలగించడమే కమ్యూనిస్టు లక్షమని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఆదివారం మాజీ వైస్ ఎంపీపీ సిపిఐఎం మండల కమిటీ సభ్యులు కల్లూరి యాదగిరి స్మారక స్తూపంను మాజీ ఎమ్మెల్యే సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి నారీ ఐలయ్యతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆవిష్కరించారు. స్తూప ప్రహరీ ప్రాంగణాన్ని మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం గ్రామ శాఖ కార్యదర్శి దండు నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిస్టుగా జీవించడం అంత సులువైనది ఏమి కాదని కల్లూరి యాదగిరి గ్రామ సర్పంచ్ గా ఎంపీటీసీగా వైస్ ఎంపీపీ గా ప్రజా ప్రతినిధిగా పని చేస్తూ ప్రజల సమస్యలే పరిష్కారమే పరమావధిగా మార్క్సిజం సిద్ధాంతాన్ని నమ్మి కమ్యూనిస్టు ఆశయం కోసం చాలామంది ప్రాణాలను బలిదానం చేశారని అలాంటి కమ్యూనిస్టులు గా పనిచేసిన గొప్ప నాయకుల లో కల్లూరి యాదగిరి ఒకరు అని కొనియాడారు. . ఈ ప్రాంతంలో తెలంగాణ సాయుధ పోరాటం భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాటాలు జరిగాయి. ఈ పోరాటంలో చాలామంది అమరులు ప్రాణాలు అర్పించి జెండాను ఎరుపు ఎక్కించారని పేర్కొన్నారు. నాడు చేసిన పోరాటాలను నేడు స్ఫూర్తిగా పోరాటాలు చేస్తున్నామని చెప్పారు. దోపిడి విధానం, అలచివేత వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వంలో తిరగబడ్డారు పోరాడారని గుర్తు చేశారు. చరిత్రలో చిరస్మరణీయంగా ఉన్న తెలంగాణ సాయుధ పోరాటం స్ఫూర్తితో నేడు తెలంగాణలో అనేక విషయాలలో ఆదర్శవంతంగా ముందుందని పేర్కొన్నారు. బూర్జువా పార్టీలు ఎన్ని మాయ మాటలు చెప్పినా ఆటంకాలు సృష్టించిన ఎన్నికల్లో దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నప్పటికీ ఎర్రజెండా ముందుకెళు తుందంటే సిద్ధాంతంలో ఉన్న గొప్పతనం అని పేర్కొన్నారు.

# ఐకెపి (ఇందిరా క్రాంతి పథకం) కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి





చివ్వెంల ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.ఆదివారం చివ్వెంల మండల పరిధిలోని మున్యా నాయక్ తండ తుల్జారావుపేట,దురాజ్ పల్లి ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.రైతులకు మద్దతు ధర అందించాలన్నారు.మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.నేడు రాష్టంలోని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు.రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, మద్దతు ధర, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు.అందుకోసమే రాష్టంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు.రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య,సి సి లు సైదులు, చందు,మున్యా నాయక్ తండ సర్పంచ్, తుల్జారావుపేట సర్పంచ్,దురాజ్ పల్లి వార్డు కౌన్సిలర్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ కరీం, ఏలుగురు వీరయ్య, పందిరి మల్లేష్, మాజీ సర్పంచ్ అయితే గాని జాయిన్ అయ్యా, గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి నవీన్ ఖాన్,ప్రజా ప్రతినిధులు, అధికారులు,నాయకులు పార్టీ కార్యకర్తలు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కెమిస్ట్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**భువనగిరి,ఏప్రిల్ 12**

(ప్రజాజ్యోతి)ప్రజా పాలన ప్రగతి, ప్రనాళికలో భాగంగా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు సేవించకూడదని మెడికల్,షాపుల యాజ మాన్యలు, భువనగిరి సాయి బాబా,టెంపుల్ నుండి,ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఇందులో ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డ్రగ్స్ కంట్రోలర్ ఏ డి సి,వి,రవి కుమార్,యాదాద్రి జిల్లా వైద్య అధికారి డా,మనోహర్ తెలంగాణ ఆంటీ,నార్కోటిక్ బ్యూరో డి ఎస్పీ ఈగల్ టీం సైదులు, డా,కిరణ్ ఆర్ ఎం ఓ వివేకానంద ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపాల్, డా,హేమమాలిని పాల్గొన్నారు.ఈ సందర్బంగా నార్కోటిక్ డైరెక్టర్




మరియు ఈగల్ టీమ్ అధికారి మాట్లాడుతూ డ్రగ్స్,అమ్మకూడదని హెచ్చరించారు,అదే విధంగా యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలు సేవించకూడదని అన్నారు.ఆల్ ఫ్రాజ్ నిద్ర వచ్చే మత్తు మందు డాక్టర్ ప్రెస్క్రిప్షన్,లేకుండ మెడికల్ షాపుల యాజమాన్యం అమ్మ కూడదని అన్నారు.అలాగే డాక్టర్ సలహా మేరకే మందులను వాడాలని, అన్నారు.అదే విధంగా యువకులు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాల జోలికి,వెల్లి తమ విలువైన జీవితాలను,నాశనం చేసుకో కూడదని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలొ,యాదాద్రి జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసి యేషన్ అధ్యక్షులుతిరందాస్ ధనుంజయ, జిల్లా సెక్రెటరీ కుక్కుట భాస్కర్ జిల్లా ట్రెజరర్, కొందూరు,భాస్కర్ యాదాద్రి జిల్లా వివిధ మండలాల కెమిస్టడ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు దాదాపు,300 మంది ఈ ర్యాలీ కార్యక్రమానికి హాజర య్యారు.వివేకానంద కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థి విద్యార్థులు సామాజిక కార్యకర్తలు దాదాపు వెయ్యి మంది సభ్యులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లొ రిలీఫ్ మెడికల్ యాజమాన్యం,ఎండీ ముబీన్ బియా బాని,సంతోష్ మెడికల్ హాల్ యాజమాన్యం ఓల్డ్ ప్రిన్స్ మెడికల్ యాజమాన్యం,జాకిర్ న్యూప్రిన్స్ మెడికల్ అక్రమ్,సన,సన ఏజెన్సీ ఖుర్శీద్,ఫ్రైడ్ ఏజెన్సీ జావీద్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

